E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ | డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 188 (కాంప్లిమెంటరీ కాపీ) 7-4-2024 పేజీలు : 12

Digital Edition




## -కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సెంటిమెంట్ కలిసొచ్చేనా..?

హైదరాబాద్: కాం(గ్రెస) పార్టీకి తెలంగాణ సెంటిమెంట్ కలిసి వస్తోందా..? ఈసారైనా ఆ పార్టీ కేంద్రంలో అధికారం చేపడుతుందా..? అంటే ఔనననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడ నుంచి సమరశంఖం పూరించారు. అక్కడి నుంచే ప్రచారం స్టార్ట్ చేశారు. ఆరు గ్యారంటీలను ప్రకటించారు. గ్యారంటీలు జనాలను ఆకర్షించాయి. వివరాలు 2లో




## షాకింగ్ న్యూస్ చెప్పిన ఉత్తమ్.. అదే జరిగితే..

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిషాకింగ్ న్యూస్ ఒకటి చెప్పారు. అదే జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటారా? త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. నిన్న కరీంనగర్ లో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. వివరాలు 2లో



## కంటోన్మెంట్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్

శ్రీగణేష్ పేరును ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ ఉప ఎన్నిక

### ఢిల్లీ మద్యం కేసు

## రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన కవిత



ఢిల్లీ: ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. వివరాలు 2లో



### కాంగ్రెస్ వచ్చింది

## కరువొచ్చింది: మాజీమంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ వందరోజుల పాలనలో కరెంటు లేదు, నీళ్లు లేవు, ఆఖరికి రైతులకు కన్నీళ్లే మిగిలాయని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. ఇవాళ సంగారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుదీక్షలో ఆయన పాల్గొన్నారు.



## ఇక్కడ పోటీచేయడమేంటీ- రాహుల్‌గాంధీ పై స్మృతి ఇరానీ సెటైర్లు..

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సెటైర్ వేశారు. కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కె. సురేంద్రన్‌కి మద్దతగా స్మృతి ఇరానీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీ మే హగ్గింగ్, కేరళ మే బెగ్గింగ్, కర్ణాటక మే థగ్గింగ్ అంటూ సెటైర్లు వేశారు. వివరాలు 2లో



## కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ విసుర్లు!

ఇతర పార్టీల నుంచి నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ అంటూ కేటీఆర్ విమర్శలుఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకోవడం మంచిదేనన్న బీఆర్ఎస్ నేత కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలానే చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి ఉంటుందని ఎద్దేవాతాను హామీ ఇచ్చిన దానికి పూర్తి వ్యతిరేకంగా హస్తం పార్టీ విధానాలు ఉంటాయన్న కేటీఆర్. వివరాలు 2లో




## ఫోన్ ట్యాపింగ్: మంత్రి జూపల్లి కృష్ణారావు షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. వివరాలు 2లో



### ఇచ్చిన హామీలను అమలు చేయకుండా..

## మళ్లీ ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డిరాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలుఏ ముఖం పెట్టుకుని రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారంటూ కిషన్ రెడ్డి ధ్వజం బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. వివరాలు 2లో

## కాంగ్రెస్ వచ్చింది:కరువొచ్చింది: మాజీమంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ వందరోజుల పాలనలో కరెంటు లేదు, నీళ్లు లేవు, ఆఖరికి రైతులకు కన్నీళ్లే మిగిలాయని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. ఇవాళ సంగారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుదీక్షలో ఆయన పాల్గొన్నారు.

%ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారనీ. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం చెల్లించాలి. చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.20 లక్షలు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మానాలని అన్నారు. మామీద విమర్శలు చేయండి, తిట్టండి. కానీ రైతుల గురించి ఆలోచించండి, వాళ్ళను ఆదుకోండి. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండని సూచించారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు రూ.15 వేలు, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతుల రూ.15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేని, కేసీఆర్ రైతులు దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారన్నారు. . కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వడ్ల కొనబోమని చెప్పింది బీజేపీ కాదా? కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారన్నారు. మాట తప్పిన మీకు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదని, రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుందని రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని, మీకు అండగా మేముంటామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ విసుర్లు!

ఇతర పార్టీల నుంచి నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ అంటూ కేటీఆర్ విమర్శలుఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకోవడం మంచిదేనన్న బీఆర్ఎస్ నేత

కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలానే చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి ఉంటుందని ఎద్దేవా

తాను హామీ ఇచ్చిన దానికి పూర్తి వ్యతిరేకంగా హస్తం పార్టీ విధానాలు ఉంటాయన్న కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. భారతదేశంలో ఇతర పార్టీల నుంచి నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే హస్తం పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రారంభించిన ఆయారాం-గయారాం సంస్కృతి పట్ల ఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకోవడం మంచిదేనని చెప్పుకొచ్చారు.

కాగా, తాజాగా కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కోసం విడుదల చేసిన తన మెనిఫెస్టోలో పార్టీ మారితే ఆటోమెటిక్‌గా సభ్యత్వం రద్దు అవుతుందనే హామీ బాగుందని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలానే చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి ఉంటుందని ఎద్దేవా చేశారు. తాను హామీ ఇచ్చిన దానికి పూర్తి వ్యతిరేకంగా హస్తం పార్టీ విధానాలు ఉంటాయని బీఆర్ఎస్ నేత తెలిపారు.

ఒకవైపు తన మెనిఫెస్టోలో ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకోమంటూనే.. తెలంగాణలో కారు గుర్తుపై గెలిచిన గులాబీ పార్టీ ఎమ్మెల్యేకి ఎంపీ టికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే మరో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను రాజీనామా చేయకుండానే తన పార్టీలో కలుపుకుందని విమర్శించారు.

రాహుల్ గాంధీకి తమ హామీలపై నిబద్ధత ఉంటే ఈ అంశంపై మాట్లాడాలన్నారు.



ఇప్పటికైనా బీఆర్ ఎస్ నుంచి చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని లేనిపక్షంలో స్పీకర్ ద్వారా అనర్హత వేటు వేయించాలన్నారు. తద్వారా తాము చెప్పిందే చేస్తామని, అబద్ధాలు చెప్పమనే విషయాన్ని నిరూపించుకోవాలని రాహుల్ గాంధీని కేటీఆర్ సవాల్ చేశారు




## కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సెంటిమెంట్ కలిసొచ్చేనా..?

హైదరాబాద్: కాంగ్రెస) పార్టీకి తెలంగాణ సెంటిమెంట్ కలిసి వస్తోందా..? ఈసారైనా ఆ పార్టీ కేంద్రంలో అధికారం చేపడుతుందా..? అంటే ఔననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడ నుంచి సమరశంఖం పూరించారు. అక్కడి నుంచే ప్రచారం స్టార్ట్ చేశారు. ఆరు గ్యారంటీలను ప్రకటించారు. గ్యారంటీలు జనాలను ఆకర్షించాయి. మళ్లీ ఇప్పుడు లోక్ సభ ఎన్నికల (%వాశీనియిఎష్టు ్రాశీశ్రీశ్రీం%) వేళ తుక్కుగూడ నుంచి జన జాతర బహిరంగ సభ చేపట్టింది. సభ వేదిక నుంచి కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) పార్టీ జాతీయ మేనిఫెస్టో రిలీజ్ చేస్తారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఆరు గ్యారంటీలు ప్రకటించడం, అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే సీన్ రిపీట్ అవుతోందని ఆశిస్తున్నారు.

### పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

## విధ్వంసాన్ని సృష్టించాయి : రేవంత్ రెడ్డి

పదేళ్లలో దేశానికి బీజేపీ ఏం చేసిందని ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తుక్కుగూడ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగురబోతోందని.. బీఆర్ఎస్‌ను ఓడించినట్టుగానే బీజేపీని ఓడించాలని ఆయన పేర్కొన్నారు. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా అంటూ ప్రశ్నలు గుప్పించారు. మతం పేరుతో చిచ్చుపెట్టి మూడోసారి అధికారం కోసం కుట్ర చేస్తున్నారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌లో వరదలొస్తే కిషన్ రెడ్డి ఒక్క పైసా అయినా తెచ్చారా అంటూ రేవంత్ ప్రశ్నించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారన్నారు. తెలంగాణలో 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నామని రేవంత్ తెలిపారు. కేసీఆర్ మాట్లాడుతున్న మాటలకు చెర్లపల్లిలో చిప్పకూడు తినిపిస్తామన్నారు. పదేళ్లలో కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎన్ని అని ఆయన ప్రశ్నించారు. లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత తమదని ఆయన హామీ ఇచ్చారు. వంద రోజుల పాలన మీ ముందందని ఆయన తెలిపారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. 6 గ్యారెంటీలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. మా 100 రోజుల పాలన నచ్చితే 14 లోక్‌సభ సీట్లలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ నుంచి నిధులు తెచ్చుకోవాలంటే 14 మంది ఎంపీలను గెలిపించాలన్నారు. కేసీఆర్ ఫ్యామిలీకి జైల్లో డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తానని రేవంత్ అన్నారు.



## షాకింగ్ న్యూస్ చెప్పిన ఉత్తమ్.. అదే జరిగితే..

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిషాకింగ్ న్యూస్ ఒకటి చెప్పారు. అదే జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటారా? త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. నిన్న కరీంనగర్ లో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్
ఛానల్ ఫాలో అవ్వండి

ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టే. అయితే ఉత్తమ్ మాటల్లో నిజమెంతుందనేది తెలియాల్సి ఉంది.

## ఇక్కడ పోటీచేయడమేంటీ- రాహుల్‌గాంధీ పై స్మృతి ఇరానీ సెటైర్లు..

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సెటైర్ వేశారు. కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కె. సురేంద్రన్‌కి మద్దుతగా స్మృతి ఇరానీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీ మే హగ్గింగ్, కేరళ మే బెగ్గింగ్, కర్ణాటక మే థగ్గింగ్ అంటూ సెటైర్లు వేశారు.

రాహుల్ వయనాడ్ లో ఎందుకు పోటీ చేస్తున్నాడు.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో పోటీ చేయొచ్చు కదా అని ఇండియా కూటమిలోని వామపక్ష పార్టీలే ప్రశ్నిస్తున్నాయని అన్నారు. వయనాడ్ లో రాహుల్ గాంధీ పోటీ చేయడాన్ని ఆ రాష్ట్ర సీఎం పినరాయి విజయన్ తప్పుబట్టాడు అని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గుర్తు చేశారు.

మహిళలు భారీ సంఖ్యలో బీజేపీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఓట్లు వేయడం ఏ టీవీ సీరియల్‌ల ఆట కాదు.. ఇది ఒక భారీ బాధ్యత, ప్రతి ఒక్కరూ రాజకీయాల్లో మహిళలను సీరియస్‌గా తీసుకోవాలనుకుంటే.. మనం ముఖ్యమైన రాజకీయ విషయాలపై దృష్టి పెట్టాలని ఆమె మహిళలందరినీ కోరారు. 'సాస్-బాహు' సీరియల్స్ జీవిత వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని తెలిపారు

## ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. మళ్లీ ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డిరాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఏ ముఖం పెట్టుకుని రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారంటూ కిషన్ రెడ్డి ధ్వజం

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి విఫలమైందని దుయ్యబట్టారు. గొప్పగా చెప్పుకున్న ఆరు గ్యారంటీలను అమలు చేయించలేని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారు? అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని అన్నారు.

రాష్ట్ర ప్రజల దృష్టి ఇప్పుడు బీజేపీపై ఉందని చెప్పిన కిషన్ రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల్లో వారు మోదీకే ఓటు వేయాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల కోసం మెనిఫెస్టోలు విడుదల చేయడం కాదని, ముందు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మళ్లీ ఓటు అడిగే నైతిక హక్కు హస్తం పార్టీకి లేదని విమర్శించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ.. పథకాల అమలుపై లేదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్

శ్రీగణేష్ పేరును ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్

ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ ఉప ఎన్నిక

బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కంటోన్మెంట్ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలతో పాటే కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నిక జరగనుంది. ఇక ఈ ఉప ఎన్నిక కోసం అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం తన అభ్యర్థిని ప్రకటించింది. కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీగణేష్ పేరును ఖరారు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ శ్రీగణేష్ పేరును ఖరారు చేశారు. కాగా, శ్రీగణేష్ ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరఫున పోటీ చేసి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. గులాబీ పార్టీ నుంచి పోటీ చేసిన లాస్య నందిత గెలిచారు. కానీ, ఆమె ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయింది.

## ఫోన్ ట్యాపింగ్: మంత్రి జూపల్లి కృష్ణారావు షాకింగ్ కామెంట్స్




హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. "గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

# అధికారులు చర్యలు తీసుకోవాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి జిల్లా కేంద్రంలో గల వెటర్నరీ హాస్పిటల్లో వైద్యులు సమాచారం లేకుండా కార్యాలను వస్తున్నారా లేదా అనేది రైతులు ఇబ్బందులు పడుతుండడం వలన పై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు హాస్పిటల్లో ముగ్గురు అధికారులు విధులు నిర్వహిస్తుండగా ఒక్కరు సెలవు పై వెళ్లారని మరొకరు బయటకు వెళ్లారని ఇలా చెపుతూ ఎప్పుడు చూసినా కార్యాలయంలో ఏ ఒక్క వైద్యులు కూడా లేకపోవడం వలన అనేక ఇబ్బంది ఏర్పడుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు ప్రభుత్వం నుండి లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం కార్యాలయాలకు సరిగ్గా రాకపోవడం వీటన్నింటిపై అధికారులు చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:హాలియా పట్టణం యం.ఆర్. ఓ కార్యాలయ ఆవరణలో
బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు.
రైతు నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన
నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి,
సభాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు నోముల భగత్,మరియు టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నేతలు, కార్యకర్తలు, నాయకులు, రైతులతో కలిసి రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ.కరువులో నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎండిపోయిన పంటల రైతులకు ఎకరానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద పంట సాగు చేస్తున్న నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో.పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, మాజీ ఎంపీపీలు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, వివిధ మండలాల మండల అధ్యక్షులు, తాజామాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, నేతలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో “బీజేపీ ఆవిర్భావ దినోత్సవం”



## -బీజేపీ జెండా ఆవిష్కరించిన కొల్లూరి యోగానంద్

వరంగల్, ఏప్రిల్ 06 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ లో బీజేపీ రాష్ట్ర నాయకుడు కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన యోగానంద్ బీజేపీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో బీజేపీ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 41 డివిజన్ బీజేపీ నాయకులు మంద బాబురావు, మైదం సుదర్శన్, పోలేపాక జనార్ధన్, వేల్పుగొండ రాజేష్, గాదె ప్రవీణ్, 42వ డివిజన్ బీజేపీ నాయకులు మోహన చారి, పరమేశ్వర్, బోయిన రాజు, వెంకన్న, చిట్ల సారయ్య, వేల్పుగొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గో సేవకు గాను ఉగాది పురస్కారానికి ఎంపికైన శ్రీ ధర్మశాస్త్ర గోశాల

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

దేవా కళాబృందం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి-శ్రీక్రోధినమ సంవత్సరం ఉగాది పురస్కారాలు -2024 సేవా రత్న అవార్డు అందుకున్న శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ అధ్యక్షులు బండారి సూర్య . నిస్వార్థ మనసుతో గోమాతలకు నిరంతర సేవలు అందిస్తు, మానవత్వాన్ని చాటి చెబుతూ సేవా రంగంలో మీరు చేస్తున్న కృషి ఎంతో ప్రశంశనియం, మనముందు మీ రంగంలో జాతి గర్వించ దగ్గ ఉత్త మోతమ వ్యక్తులుగా వెలుగొందించాలని కోరుతూ, మీరు చేస్తున్న సేవలు అభినందిస్తూ 2024 ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బిట్ -బిట్ డాన్స్ అకాడమీ. తరపున శుక్రవారం రోజున పెద్దపెల్లిజిల్లాకేంద్రంలోని అమర్చంద్ కళ్యాణమండపలో జరిగిన ఉగాది పురస్కారాలలో సినీ, టీవీ యూట్యూబ్ స్టార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు . మా శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని, మాకు ఇన్ని రోజులుగా సహకరస్తూ వస్తున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట అన్నదానం చేయండి

## ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రం ,సుల్తానాబాద్ పట్టణంలో అనాథలు , భిక్షాటన చేసే వారికి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగం పల్లె గ్రామానికి చెందిన కొండి నిశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు కొండి రమ్య-శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఎదుటి వ్యక్తి కష్టాల్లో ఉన్న వారికిని ఆదుకోవాలని అన్నారు. అందులో అన్నదానం యొక్క గొప్పతనం ఏమిటి అంటే ఎవరినైనా పిలిచి వజ్ర వైడూర్యాలు లేదా డబ్బులు ఇచ్చినా కూడా తనకు మన తృప్తి ఉండదని, అదే మన ఇంట్లో కూర్చోబెట్టి కడుపునిండా భోజనం పెడితే కడుపు నిండాక ఇక నాకు చాలు అని లేచి చెప్పే ఏకైక పదం ఉందంటే అది అన్నదానమేనని,అందుకే మా యువ సంకల్ప ఫౌండేషన్ గత 5. సంవత్సరాలుగా నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, దీనికి సహకరిస్తూ వస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్. సభ్యులు దేశెట్టి రమేష్ ఆరేపల్లి మనీ. సంపత్ .సెంటర్ సిబ్బంది సరస్వతి. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడు శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య.

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్



స్థానిక విద్యారణ్యపురిలోని శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఆచార్య ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఉపాధ్యాయుడికి రక్త దానాన్ని చేసి ఆదుకున్నారు.వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన కిషోర్ అనే ఉపాధ్యాయుడికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల అత్యవసరంగా సర్జరీ కొరకు ఓ పాజిటివ్ రక్తం అవసరం వచ్చింది. ఆ విషయం తెలిసిన వెంటనే శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య హుటాహుటిన కరీంనగర్ లోని హరిణి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం ముద్రకోల రాజు ప్రిన్సిపల్ రాజకుమార్ ఆచార్య ను అభినందించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ .. రాజ్ కుమార్ ఆచార్య సమాజ సేవలో భాగంగా ఇప్పటికీ దాదాపు 60 సార్లు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకున్నారని తెలియజేశారు.

## ఘనంగా బిజెపి అవిర్బావ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామంలో జెండా ఎగురవేయడం జరిగినది. ఆదే విదంగా టిఫిన్ బీటెక్ కార్యక్రమం జరిగింది.ఇందులో కర్మికొండఅశోక్ జిల్లా పోర్ లీడర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్ చారి,రివెల్లి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ వరకాలమహేందర్ గౌడ్,పందులభరత్, కోయిగూర బాబు,సుంకరిమహేష్ గౌడ్, పులిగిల్లలక్ష్మణ్ చారి,బొడ్డుపల్లి మల్లేశ్, సిలివేరు సురేష్,జుపెల్లి శివ, పాటిరవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా సీనియర్ నాయకులు వర్కాల మహేందర్ గౌడ్ కు సన్మానం చేయడం జరిగింది.బూత్ నెంబర్ 59,60,61లలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## తుక్కుగూడ లో జరిగే జన జాతర సభకు బయలుదేరిన పత్తిపాక కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ జిల్లా శాయంపేట 06/04/24




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామం నుండి తుక్కుగూడ లో జరిగే లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం నిర్వహించిన జన జాతర సభకు పత్తిపాక గ్రామం నుండి బయలుదేరారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి గ్రామ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి గ్రామ యూత్ అధ్యక్షులు ముస్కుల నరేష్ రెడ్డి మండల నాయకులు పెరుమాండ్ల భద్రయ్య ,తుడుం రవి, తుడుం చంద్రమౌళి , బోయిని అశోక్ ,బోయిని పైడి అంకేశ్వరం కుమారస్వామి, కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు బయలుదేరారు.

## జోగంపల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి బోనాలు



ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

ప్రజా గొంతుక /శాయంపేట/ 06/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని జోగంపల్లి గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించడం జరిగింది. సంవత్సరానికి ఒకసారి పెద్దమ్మతల్లి బోనాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ ముదిరాజ్ కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మెపా అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ విచ్చేసి పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్ , భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ,మెపా సభ్యులు కొత్తగట్టు కృష్ణస్వామి ముదిరాజ్,తాళ్ళ రవి ముదిరాజ్ ,గ్రామ ముదిరాజ్ సంఘ పెద్ద మనుషులు మారబోయిన సాంబయ్య కౌటం లక్ష్మీనారాయణ గారు,పల్లె బోయిన భాస్కర్,లక్కం అశోక్, కౌటం బాబు, కౌటం రాజేందర్ ,కౌటం ప్రభాకర్, పల్లబోయిన రఘు, గారు మారబోయిన బిక్షపతి, మారబోయిన లక్ష్మీపతి, మారబోయిన అశోక్ , బుస శ్రీనివాస్ , బుస వెంకటేష్ ,మారబోయిన ప్రభాకర్, మారబోయిన, భాస్కర్ , ఏదుల రాంబాబు, ఏదుల మనోహర్,ఏదుల ఆగయ్య, కౌటం రవి, కౌటం గణేష్, కౌటం ప్రభాకర్ , ఈరబోయిన సదయ్య, చెక్క కొమురెల్లి, మూడేడ్ల విజేందర్ , లు, గ్రామ ముదిరాజ్ కులాస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోగంపల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి బోనాలు



ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

ప్రజా గొంతుక /శాయంపేట/ 06/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని జోగంపల్లి గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించడం జరిగింది. సంవత్సరానికి ఒకసారి పెద్దమ్మతల్లి బోనాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ ముదిరాజ్ కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మెపా అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ విచ్చేసి పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్ , భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ,మెపా సభ్యులు కొత్తగట్టు కృష్ణస్వామి ముదిరాజ్,తాళ్ళ రవి ముదిరాజ్ ,గ్రామ ముదిరాజ్ సంఘ పెద్ద మనుషులు మారబోయిన సాంబయ్య కౌటం లక్ష్మీనారాయణ గారు,పల్లె బోయిన భాస్కర్,లక్కం అశోక్, కౌటం బాబు, కౌటం రాజేందర్ ,కౌటం ప్రభాకర్, పల్లబోయిన రఘు, గారు మారబోయిన బిక్షపతి, మారబోయిన లక్ష్మీపతి, మారబోయిన అశోక్ , బుస శ్రీనివాస్ , బుస వెంకటేష్ ,మారబోయిన ప్రభాకర్, మారబోయిన, భాస్కర్ , ఏదుల రాంబాబు, ఏదుల మనోహర్,ఏదుల ఆగయ్య, కౌటం రవి, కౌటం గణేష్, కౌటం ప్రభాకర్ , ఈరబోయిన సదయ్య, చెక్క కొమురెల్లి, మూడేడ్ల విజేందర్ , లు, గ్రామ ముదిరాజ్ కులాస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు

**ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ**

**క్రమశిక్షణ గల కార్యకర్తలే బీజేపీ బలం**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట/ హుజురాబాద్ :-

బిజెపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన డాక్టర్ సమప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచన విధానాలకు అనుకూలంగా వారి స్ఫూర్తితో బిజెపి పార్టీ ఆవిర్భవించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి జాతీయ ప్రథమ అధ్యక్షులు అటల్ బిహారీ వాజ్ పాయ్,అతనికి అండగా లాల్ కృష్ణ అద్వాని పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. 1984లో జరిగిన లోకసభ ఎన్నికల్లో బిజెపి రెండు స్థానాలు గెలుపొందడం జరిగిందని, అందులో హనుమకొండ పార్లమెంటు నియోజక వర్గం ఒకటని ఆనాడు జమ్మికుంట ప్రాంతం హనుమకొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉండేదని గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజ్పాయ్ ఈ దేశానికి ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందించారని వారి స్ఫూర్తితో ఈనాటి ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా ఒకపక్క పార్టీ పటిష్టతకు కృషి చేస్తూనే దేశాన్ని ముఖ్యంగా రక్షణ,అభివృధి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాడని కొనియాడారు. నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారని మళ్లీ ఈ దేశానికి నరేంద్ర మోడీ నాయకత్వం కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, దానికి అనుగుణంగా ఈ ప్రాంత ప్రజలు కూడా నరేంద్ర మోడీ మద్దతుగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి కార్యకర్తలందరూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు కష్టపడి పనిచేసి బండి సంజయ్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర



పార్టీ పిలుపుమేరకు పోలింగ్ కేంద్రం స్థాయిలలో బీజేపీ కార్యకర్తలు టిఫిన్ బైటేక్ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ విషయాలను ఉమ్మడిగా చర్చించుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ మోతే స్వామి ఇటికాల సరూప తూడి రవిచంద్ర రెడ్డి కొలకని రాజు మేక సుధాకర్ రెడ్డి ఠాగూర్ రాకేష్ బల్బుకురి రాజేష్ మోడేం రాజు గండికోట సమ్మయ్య కొండ్లె నాగేష్ బచ్చు శివకుమార్ బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ గర్రపల్లి నిరుప రాణి శనిగరపు రవి ఇల్లందుల శ్రీనివాస్ గుర్రం పరశురాం ముకుందం సుధాకర్ కొండపర్తి ప్రవీణ్ అప్పల రవీందర్ యాంసాని సమ్మయ్య పత్తి జనార్దన్ రెడ్డి జడల శ్రీనివాస్ శ్రీవర్తి అఖిల్ మంతిని అశోక్ కనమల లక్ష్మి భాగ్య కేశ సరూప చుక్కల గంగా భవాని కొంద్ర సులోచన మైస లక్ష్మి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలను వెంటనే

# రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

సాగు నీటికి రైతులను తాగు నీటికి ప్రజలకు,మూగా జీవాలను తక్షణమే పరిష్కారం చూపాలి.

రైతు బంధు వేయాలి,రుణ మాఫీ వెంటనే చేయాలి.

రైతుల విషయంలో అలసత్వం వహిస్తే ఉద్యమాలు తప్పవు నీకు తగిన గుణపాఠం చెబుతాం.

మధిర రైతు నిరసన దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. మధిర పాత రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు రైతు గోస నిరసన దీక్ష కార్యక్రమాలను చేపట్టడం జరిగింది దానిలో భాగంగా మధిరలో జిల్లా పరిషత్ చైర్మన్, మరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన నియోజకవర్గస్థాయి నిరసన దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు పెద్ద ఎత్తున హాజరై ఎండిపోయిన పంటలను తీసుకొచ్చి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో రైతులు ఆనందంగా సుభిక్షంగా ఉన్నారని రైతుబంధు రైతు బీమా రుణమాఫీ లాంటి మరెన్నో కార్యక్రమాలను సకాలంలో రైతులకు అందజేయడం జరిగిందని కానీ సాధ్యం కాని 420 అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన మూడు నెలలకే రైతులకు సాగునీరు, విరామం లేని కరెంటు, ప్రజలకు, మూగజీవాలకు తాగు నీరు అందించలేని పరిస్థితి వచ్చిందని ఇలాంటి చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఓటు వేసినందుకు ప్రజలు కుమిలిపోతున్నారు అన్నారు.



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి అరిగి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణుబాబు,రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, కౌన్సిలరీ ఇక్బాల్, ప్యారి బి వి ఆర్ యూత్ లీడర్ అబ్బూరి రామన్,తిమోతి, వెంకటయ్య,యం పి టీ సి నాగేశ్వరావు, కోటిరెడ్డి, సర్పంచ్లు బొగ్గుల వీరారెడ్డి, పెద్ద బుచ్చయ్య, బుర్రి బాబు,రామి రెడ్డి, ప్రసాద్, తోక వెంకయ్య,వీర బాబు,ఏర్రయ్య,తోగరు ఓంకార్,కొత్తపల్లి నరసింహా రావు, బత్తుల శ్రీను, వేములపల్లి శ్రీను, జేవీ రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మూడు జాంబు,నాగులవంచ రామారావు, గుగులోత్ కృష్ణ,వేల్పుల శివ,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా నారాయణపేట:-ప్రజా గొంతుకు ప్రతినిధి:-// మక్తల్ //

**రుద్రసంద్రం రామలింగం పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి**

పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా యువతని ఉందని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం పేర్కొన్నారు 7 నియోజకవర్గాలలో యువతను పూర్తిగా మర్చిపోయిన రెండు జాతీయ పార్టీలు ఈరోజు లోక్సభ ఎలక్షన్లు ఉన్నాయని చెప్పి అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ రెండు కూడా మాయమాటలు చెప్పి యువత జీవితాలను నాశనం చేస్తున్నది ఆగ్రహ వ్యక్తం చేశారు. నిజంగా యువతపై కేంద్రానికి రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉన్నారు కాబట్టి జీవోలు తీయడం జీవోలు ఇవ్వడం చాలా సులువు దానికి ఇక్కడ పాలమూరు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న వంశీచందర్ రెడ్డి గారు అనుకుంటే 7 నియోజకవర్గాల్లో యువత కోసం ఒకొక్క నియోజకవర్గానికి 50 కోట్లతో స్కిన్ డెవలప్మెంట్ కేంద్రంవ ఏర్పాటు చేసే విధంగా ఉంది నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే ఈ పని చల్లా వంశీధర్ రెడ్డి గారు చేస్తారా అని అన్నారు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్న శ్రీమతి డీజే అరుణమ్మ గారి ప్రభుత్వం కేంద్రంలో ఉంది మరి ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు అన్నారు

కాబట్టి ఏడు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువత మొత్తం కూడా ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ఓటు ఎంత విలువైందో వాళ్ళిద్దరిలో ఎవరు గెలిచినా ఈ ప్రాంతంలో ఉండేవారు కాదు నేను స్వతంత్ర అభ్యర్థిగా బడిలో ఉంటుందా? నేను ఓడిన గెలిచిన పాలమూరులోనే ఉంటా కాబట్టి ఒక్కసారి ఆలోచించండి విలువైన వజ్రాయుధాన్ని వృధా చేయకండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు వెయ్యండి మీకై మీకోసం పాలమూరులోనే ఉంటా ప్రతి యువత కోసం పని చేస్తా అన్నారు.



# కల్వకుంట్ల ఫ్యామిలీకి ఇక శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కు

**మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారస్తులు, రియల్టర్ల ఫోన్లు ట్యాపింగ్ చేసిన ఆరోపణలపై ఇప్పటికే పలువురు అధికారులను అరెస్ట్ చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉన్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసుపై మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న రియాక్ట్ అయ్యారు. ఆమె నివాసంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వెనక కల్వకుంట్ల కుటుంబం పాత్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు.మా పార్టీ ఎమ్మెల్యేల,మంత్రుల పాటు చాలా మంది ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఇష్యూపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులు డీజీపీకి ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఇక కల్వకుంట్ల కుటుంబానికి శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న ఎద్దేవా చేశారు.



## తుక్కుగూడ సభకు భారీగా తరలిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తుక్కుగూడ “జన జాతర” బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ విచ్చేసి ఎన్నికల మానిఫెస్టోని విడుదల చేయచున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుక్కుగూడ “జన జాతర” బహిరంగ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి జ్యోత్స్న శివారెడ్డి పున్నారెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ డివిజన్ మున్సిపాలిటీ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు ఐఎన్టీయుసీ నాయకులు కార్యకర్తలు కలిసి ఈ సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు...



**మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్...**

ప్రజాగొంతుక/ జమ్మికుంట/హుజురాబాద్ ఏప్రిల్ 6:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్న ఫిర్యాదుతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమంగా వేసిన షెడ్ ను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం, నిర్మాణం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఎవరు ఆక్రమించుకున్న ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో ఆన్ లైన్ లో టీఎస్ బిపాస్ లో అనుమతి అప్లై చేసి వారం రోజుల వ్యవధిలోనే పర్మిషన్ పొందగలరన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై గళం విప్పే నేత కాసాని జ్ఞానేశ్వర్.



**చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని, మర్యాదపూర్వకంగా కలిసిన శంషాబాద్ టౌన్ ముదిరాజ్అధ్యక్షులు బొబ్బిలి.మనోజ్ కుమార్ సంఘం సభ్యులు**


ప్రజా గొంతుక :శంషాబాద్

ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న చేవెళ్ల పార్లమెంట్ లోక్ సభా సభ్యుడు బరిలో నిలుస్తున్న సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం, అధ్యక్షులు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో, ముదిరాజ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపిన ముదిరాజ్ సంఘం నాయకులు.

## నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై గళం విప్పే నేత కాసాని జ్ఞానేశ్వర్.


**చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని, మర్యాదపూర్వకంగా కలిసిన శంషాబాద్ టౌన్ ముదిరాజ్అధ్యక్షులు బొబ్బిలి.మనోజ్ కుమార్ సంఘం సభ్యులు**


ప్రజా గొంతుక :శంషాబాద్



ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న చేవెళ్ల పార్లమెంట్ లోక్ సభా సభ్యుడు బరిలో నిలుస్తున్న సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం, అధ్యక్షులు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో, ముదిరాజ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపిన ముదిరాజ్ సంఘం నాయకులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ






ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:అనుముల మండలం,వీర్లగడ్డ తండాలో.జటావత్ బుజ్జి కుమారుడు వినోద్ కుమార్ - రమ్య వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటు

సీనియర్ నాయకులు మనది పురుషోత్తం యాదవ్, త్రిపురారం మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మనది రాజశేఖర్ యాదవ్,దశరథ నాయక్,తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ వాస్తవ్యులు దండేల రాంబాబు సతీమణి దండేల పద్మావతి 5వ వర్ధంతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. దండేల పద్మావతి మీ పవిత్రాత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.దండేల రాంబాబు మీ భార్య వర్ధంతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర.. 8328226423.

## కోయిల్ కొండలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం లో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి.



జిల్లా నారాయణపేటప్రజా గొంతుక ప్రతినిధి// మక్తల్ //

బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని కోయిల్ కొండలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణమ్మ ఆధ్వర్యంలో "టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. కోయిల్కొండ లొని ఓ ఫామ్ హౌస్ లో టిఫిన్ బైటక్ లో పాల్గొని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసుకోవడం తో పాటు అభ్యర్థి గెలుపునకు అనుసరించాల్సిన పద్ధతుల పై చర్చించారు.



# చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక/ఉప్పల్ ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి కమలం పువ్వు జెండాను ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1980 లో స్థాపించిన బిజెపి పార్టీకి నేటికి 44 ఏళ్లయింది. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో బిజెపి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని పార్టీకోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేశారని మరెందరో తమ ప్రాణాలను సైతం అర్పించారని కేవలం రెండు సీట్లుతో ప్రారంభం అయినా బిజెపి ప్రయాణం ఇంత ఇంతయై వటుడు ఇంతై అనంటూ నేడు 303 సీట్లుతో అధికారంలో ఉంది. అంతేకాకుండా 11 కోట్ల ప్రాథమిక సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ.

జనసంఘ్ గా స్థాపితమై భారతీయ విలువలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణకు, భరతదేశ సమగ్రతకు అనునిత్యం శ్రమించి, సమున్నత అభివృద్ధియై లక్ష్యంగా, జాతీయ భావనే స్ఫూర్తిగా జనించిన భారతీయ జనతా పార్టీకి నేటికీ 44 ఏళ్ల శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మనఫలకం నుంచి మొలకెత్తిన జనసంఘ్ పండిట్ దీన్ దయాల్ మనస పుత్రికగా పరఢివిలి వాజపేయ్ నాయకత్వన భారతీయ జనతా పార్టీగా కమల వికాసంమై వెలిగింది. అద్వానీ రథ చక్రాల సాక్షిగా రాజనాథ్ సింగ్ సారథ్యన కనీవినీ ఎరుగునీ రితిగా అధికారంలోకి వచ్చింది. తిరిగి అమిత్ షా అధ్యక్షతన రెండోసారి ఆఖండ విజయాన్ని సాధించింది. 2014 నుంచి 2024 నేటి వరకు మన భారత ప్రధానిగా భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ భారత దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ అవినీతి రహిత పాలన అందిస్తూ కుటుంబ పాలనకు చరమ గీతం పాడి దేశ ప్రజల సంక్షేమమే సంకల్పంగా ప్రపంచంలో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందని ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ప్రధాని ఐదు శతాబ్దాల హిందవుల కల అయోధ్య రామదిరం సాకారం



చేసిన వేళ అందుకు ప్రతి బిజెపి కార్యకర్త గర్వపడాలని గోనె శ్రీకాంత్ అన్నారు. రాబోయ్యే ఎన్నికల్లో మరోసారి నరేంద్ర మోడీ కి దేశ ప్రజలంతా మద్దతుఇచ్చి అధికారంలోకి తీసుకురావాలని అందుకు కార్యకర్తలు శ్రమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సీనియర్ నాయకులు గోనె అంజయ్య ముదిరాజ్, పలుగుల యాదగిరి,పాల్వంచ విఠల్, బొమ్మగోని దాస్ గౌడ్, శామీర్ పేట చంద్రయ్య, బోడ విద్యాసాగర్, పుప్పాల వేంకటేష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్, యువమోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, దళితమోర్చ అధ్యక్షులు దాసరి యాదగిరి, కిసాన్ మోర్చ అధ్యక్షులు కావాలి నర్సింహ్మ ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, ప్రభావతి, బిజైవైయం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రావు, పారుపాటి రాంరెడ్డి, బొమ్మ రమేష్, పోలోజు శ్రీనివాస్ చారి, ఆలె నరేందర్, రామకృష్ణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దర్గా కృష్ణ, తాటికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణంలో 101వ బూతులో భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీలో బీజేపీ పార్టీ జెండాను జనసంఘ్ కాలం నుండి పనిచేసిన బీజేపీ సీనియర్ నాయకుడు పర్వతాపురం మోహన్ ఎగురవేశారు. సీనియర్ నాయకులు పర్వతాపురం మోహన్, కేతేపల్లి వెంకటేష్,గార్లపాటి శ్రీనివాసులు లను బాలాజీ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్యలు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గత 45 ఏండ్లుగా బీజేపీ నాయకులు దేశానికి చేసిన సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు మండికారి బాలాజీ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం డా.శ్యామప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాల్,అటల్ బిహారీ,లాల్ కృష్ణ అద్వానీ లాంటి ఎందరో నేతలు పనిచేశారని అన్నారు. జనసంఘ్ నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నుండి నేటి వరకు ఎందరో బీజేపీ నేతలు ఉగ్రవాదులు, తీవ్రవాదుల చేతిలో మరణించారని బాలాజీ అన్నారు. బీజేపీ ఆవిర్భావం నుండి కార్యకర్తల నోళ్ళలో నానే నినాదాలు /నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో కార్యరూపం దాల్చాయని అన్నారు. రామ మందిర నిర్మాణం, 370 అధికరణ తీసేయడం,త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు ఉన్నాయని బాలాజీ అన్నారు. మన యోగాకు ప్రపంచ గుర్తింపుతో పాటుగా మన భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఎంతో గౌరవాన్ని పెంచిన నరేంద్రమోదీ అని బాలాజీ అన్నారు. గత కొన్నే%శీ%డ్లుగా దేశంలోని పేదలందరికీ ఉచితంగా బియ్యం అందించిన నరేంద్రమోదీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రతి భారతీయులు కోరుకుంటున్నారని బాలాజీ అన్నారు. కార్యకర్తలు ప్రాణ త్యాగం చేయడం జరిగింది. అలాంటి కార్యకర్తల కల నెరవేరాలంటే మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీని చేయడమే ఇప్పుడు మన ముందున్నటువంటి



కర్తవ్యమని బాలాజీ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీటును గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా అందించి ఈ ప్రాంత అభివృద్ధిలో పలుపంచుకుందామని బాలాజీ అన్నారు.కార్యకర్తలకు నాయకులకు,అభిమానులకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్య, మాజీ జిల్లా కార్యదర్శి బట్టి జగదీష్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్, మన్నాన్ సాబ్,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బయ్య రాజు,బీజేపీ పట్టణ నాయకులు అనంత చారి,లక్ష్మీ కాంత్,ప్రవీణ్ కుమార్,మందుల మల్లేష్, రామకృష్ణ,బక్కమ్మ,లక్ష్మమ్మ,నిరంజన్,కొండల్ గౌడ్, రామకృష్ణ గౌడ్,షేరలి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్గండీడ్ ఏప్రిల్ 6

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గండీడ్ బీజేపీ మండల అధ్యక్షుడు కే విజయ్ కుమార్ రెడ్డి. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి షేర్ లింగంపల్లి ప్రబారి. గిరెమోని శ్రీనివాస్. బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏవి రాములు. అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్. మండల కార్యవర్గం నరహరి రెడ్డి. మోహన్. మల్కయ్య. బుచ్చిరెడ్డి. రవీందర్. కే రాజు. ఎం భద్రేశ్వర్. శివకుమార్. ఈట శీను. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసమాజ్ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం దశరథ్ కుమార్ అడ్వకేట్



జిల్లా నారాయణపేట:-ప్రజా గొంతుతో ప్రతినిధి:-// మక్తల్ //

ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ గారి ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వాన్ని నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో ముక్తల్ నియోజకవర్గ నాయకులు ఎం. దశరథ్ శరత్ కుమార్ అడ్వకేట్ గారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని కేవలం ముఖ్యమంత్రి తన కులానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తు తన కులానికి అన్ని పదవులు కట్టబెడుతూ కుల రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ధర్మసమాజ్ పార్టీ జెండా ఎగరవేసి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కష్టాల నుండి బాధలనుండి విముక్తి కలిగిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈశ్వర్ శివ రాజు కురుమూర్తి గారు లంబాడి ఆంజనేయులు గారు నరసింహ నగేష్ గారు పాల్గొనడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి 44వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా.



జిల్లా నారాయణపేట:-ప్రజా గొంతుక ప్రతినిధి:-// మక్తల్ //

నేడు భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ మండల్ మధ్వార్ గ్రామంలో జెండా అవిస్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ.బీ.కొండయ్య గారు అనంతరం బిజెపి పార్టీ శాఖ పిలుపుమేరకు భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మక్తల్.మగానుర్.కృష్ణ మండలల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ నిర్వహించి పార్టీకి సంబంధించిన వివిధ అంశాలను చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్%డ%నియోజక ఇంచర్జ్ బల్ రెడ్డిగారు కర్నెస్వామి జిల్లా నాయకులు సొంశేకర్ గౌడ్ నరసింహ రెడ్డి ప్రతాప్ రెడ్డి కనకరాజు రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బలరాంరెడ్డి మండల ప్రెసిడెంట్లు%డ%ప్రధాన కార్యదర్శులు చిట్యాల లక్ష్మణ్ నారాయణ శ్రీనివాసులు నాల్లే నార్సప్ప వివిధ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో బిజెపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల వివిధ గ్రా%ం%మాలలో భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకల సదర్భంగా ప్రతి బూత్ అధ్యక్షులు,కార్యదర్శులు వారి వారి బూతులతో జెండా ఆవిష్కరణ చేసి టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకాని మల్లేశ్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడలబిక్షం జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,ఎంపిటిసి బోయఇందిర సంజీవ,మాజీ సర్పంచ్ బాతరజు సత్యం, బిజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి దిండు భాస్కర్,మండల ఉపాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్ చారి,మండల ప్రధాన కార్యదర్శి లగొని పాండు,ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్,మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు అల్మాసిపేట గౌతమ్,మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు రేవెల్లి స్వప్న,మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు నూనె మాధవి,ఓబీసీ మోర్చ రాదారపు సత్తయ్య,మిరియాల రవి పాలకుర్ల జంగయ్య, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య,సత్యనారాయణ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి
మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతు నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మరియు టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలు కార్యకర్తలు నాయకులు రైతులతో కలిసి రైతు నిరసన దీక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కరువులో నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎండిపోయిన పంటల రైతులకు ఎకరానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని అన్నారు క్వింటల్ వరి కొనుగోలు పై 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో రైతులను నమ్మించి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు రైతాంగానికి ఇప్పటికీ వరకు కొంతమంది రైతులకు రైతు బంధు కూడా ఇవ్వని పరిస్థితి

మరియు డిసెంబర్ 9 తారీఖు నాడు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇప్పుడు రుణమాఫీ మర్చిపోయినట్టు ఉన్నారు ఇప్పటికైనా రైతులను దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ వ్యక్తం చేశారు, మహాలక్ష్మి స్కీం అని మేనిఫెస్టో విడుదల చేశారు మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారు వాటిని కూడా దృష్టిలో ఉంచుకొని అతి త్వరలో మహిళలకు అందేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ వ్యక్తం చేశారు, ఉచిత కరెంటు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇళ్లకు కరెంటు అందజేయడం లేదు ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు దృష్టిలో ఉంచుకొని వాటిని కూడా అమలు చేయాలని కోరారు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో పెళ్లిలు జరిగాయి కానీ వారికి లక్ష రూపాయలు తులం బంగారం ఇవ్వడం లేదు దానిని కూడా దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి అమలు అయ్యేలా చూడాలని కోరారు, హామీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో చొరవ ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే, కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు, కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఢిల్లీలో తెలంగాణ గొంతుకను పార్లమెంటులో వినిపించాలని కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్







రెడ్డి ప్రజలను కోరారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు మండలాల అధ్యక్షులు గ్రామాల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పరిగి పట్టణ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతన్న గోస రాష్ట్రానికి చేటు...

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
కెసిఆర్ ది జనం మెచ్చిన పాలన అయితే.
అస్తవ్యస్తంగా కాంగ్రెస్ వంద రోజుల పాలన.
ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలి.
రైతులకు వెంటనే నీళ్లు, నష్టపరిహారం అందించాలి.
షాద్ నగర్ పార్టీ ఆఫీసులో బీఆర్ఎస్ నిరసన దీక్ష.
హాజరైన ప్రజాప్రతినిధులు నాయకులు.

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

కాంగ్రెస్ అస్తవ్యస్త వంద రోజుల పాలనలో రైతులు గోస పడుతున్నారని, వారి గోస రాష్టానికి మంచిది కాదని మాజీ ఏమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరైన సమయంలో నీరు, పెట్టుబడి, కరెంట్ అందిస్తే వారు దేశానికి దిక్సూచిలా నిలబడుతారు కానీ కాంగ్రెస్ వంద రోజుల్లోనే రైతులను సర్వనాశనం చేస్తుందని అయన మండి పడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు షాద్ నగర్ మాజీ ఏమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో రైతులకు న్యాయం చేయాలని నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పాలన అవగాహన లేని పాలన అని ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ , గృహలక్ష్మి పథకం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇలా ఎ పథకం సరిగ్గా అమలు చేయలేక పోతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే రైతులు కరువుతో అల్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన ప్రజల మెచ్చిన పాలన అని, రైతులకు సరైన సమయంలో నీరు, పెట్టుబడి, కరెంటు ఇవ్వడం తో వ్యవసాయ రంగంలో అనుగ్రగామిగా కొనసాగామని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రైతు బీమా పథకం ప్రవేశపెట్టి రైతు కుటుంబాలకు సహితం



సహాయం అందేలా కృషి చేశారన్నారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న తీరుతో పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన అవగాహనతో, త్రికరణ శుద్ధితో పాలన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం పనులు కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిందని, మిగిలిన పనులు పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నల్గొండ జిల్లాలో పొలాలు సస్యశ్యామలం అవుతాయాని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు వెంటనే 25వేల నష్టపరిహారం చెల్లించాలని, రైతుబంధు 15000 వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, జెడ్పి వైస్ చైర్మన్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్, కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, మహిళా సీనియర్ నాయకురాలు రాజ్యలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల్లో మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన
## జిల్లా వ్యవసాయ శాఖ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

కూలీలచే శక్తికి మించిన పని చేపిస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు.

ఆ పని కాకుంటే ఆప్ సెంటెన్స్ వేస్తామని బెదిరింపులు.

మధిర మండలం పరిధిలోని దెందుకూరులో గ్రామం లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి తేలప్రోలు రాధాకృష్ణ పరిశీలించారు. ఎండాకాలం కావడంతో ఉపాధి హామీ కూలీల కనీస సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనంగా 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పనుల దగ్గర టెంట్ మెడికల్ కిట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు కొలతలు ప్రకారం కాకుండా కూలి వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి ఉపాధి హామీ పనులు డబ్బులు ఇవ్వట్లేదని కొలతల ప్రకారం పనిచేసిన ఇచ్చినటువంటి డబ్బులు 100 రూపాయలు కూడా పడట్లేదు అని ఉదయం 8 గంటల నుండి 11:00 దాకా నడి ఎండలో పనులుచేపిస్తున్నారని దీనివలన కూలీలకు అనేక రకాల వడదెబ్బలు జ్వరం నీరసం వచ్చే అవకాశం ఉన్నదని ఆరోగ్యం దెబ్బతింటదని కార్మికులు తెలిపారు అందుకని ఉపాధి హామీ పనిని ఎనిమిది గంటల నుండి 10:30 వరకు తగ్గించాలని కోరారు ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా కూలీలను కందకాలు తవ్వే దగ్గర వారి శక్తికి మించిన పెద్దపెద్ద మొద్దుల్ని తొవ్వి తీపిస్తున్నారు అనిఅది చాలా శ్రమతో కూడుకున్నటువంటి పనిని మహిళా కూలీలతో కూడా తీపిస్తున్నారు ఏర్లతో సహా తవ్వి తీయమని అధికారులు వారిని ఇబ్బంది పెడుతున్నారని, ఆ పని కాకుంటే ఆప్సెంట్ వేస్తామని ఉద్యోగులు బెదిరిస్తున్నారని కూలీలు వాపోయారు. ఇట్లాంటి పనులను ఉపాధి హామీ పనుల్లో పెట్టి కూలీలను ఇబ్బందికర పరిస్థితిలోకి నడుతున్నారు తేలికైనటువంటి పనులను ఉపాధిగా కల్పించి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అట్లనే కూలీలకి రవల్సినటువంటి బకాయిలు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ వెల్సన్ దెందుకూరు గ్రామ కార్మిక నాయకుడు అల్లూరి నాగేశ్వరరావు తర్వాత వి .కృష్ణయ్య అద్దంకి గోపాల్ రావు అద్దంకి పూర్ణయ్య కిలారి కృష్ణ తిరుబోయిన సత్యం కే వరలక్ష్మి అద్దంకి నాగలక్ష్మి కోయ నాగలక్ష్మి అద్దంకి సీత మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







## హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజీద్ ఇమామ్ లకు నిత్యవసర సరుకులు పంపిణీ



మైనార్టీలకు అండగా హంసాత్ ఫౌండేషన్
వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ జనగామ ఆధ్వర్యంలో దాతల సహకారంతో హంసాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా జిల్లాలో పలు మారుమూలా గ్రామాల మజీద్ ఇమామ్ లకు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు.అనంతరం మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ఇప్పటికే జనగామ జిల్లా వ్యాప్తంగా చాలా వరకు మారుమూల గ్రామాల్లో ఉన్నటువంటి మజీద్ లకు ఇఫ్తార్ లో భాగంగా ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.శనివారం హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజీద్ ఇమామ్ లకు నిత్యవసర సరుకులు అందించడంలో మాకు సహకరించిన దాతలకు పేరుపేరునా వారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ మారుమూల గ్రామాల్లో ఉన్న పేద మధ్యతరగతి ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలని మజీద్ ఈద్గా ఖబరిస్తాన్ ల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రానున్న రోజుల్లో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అద్భుతమైన కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రిజ్వాన్,ఆసిఫ్,షరీఫ్,యాకూబ్ (మెకానిక్) నెల్లుట్ల మజీద్ సదర్ సర్దార్,మజీద్ ఇమామ్,అబ్దుల్ కలాం ఆజాద్,ఆర్టీసీ కాలనీ మజీద్ ఇమామ్ మహమ్మద్ ఇమ్రాన్ అహ్మద్,పోచన్నపేట మజీద్ ఇమామ్ ముక్తార్ పాషా, రిజ్వాన్,

అబ్దుల్ రహీం మరియు పలు గ్రామాల మజీద్ ఇమామ్ లు తదితరులు పాల్గొన్నారు

## దొంగలస్తున్నారు జాగ్రత్త..!

నిల్వాయి మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి..
గ్రామాలలోని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం అందించాలి..
వేమనపల్లి ఏప్రిల్.06 (ప్రజా గొంతుక):-

వేసవిలో చోరీలు జరిగే అవకాశాలు ఉన్నాయి, నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాం, ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వాయి మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి కాలంలో పెరిగిన ఎండలు.. పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. విహార యాత్రలు, తీర్థ యాత్రలు, ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పోలీసులు హెచ్చరిస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు, తమ ఇంటి చిరునామాను పోలీసు స్టేషన్ లో ముందుగానే తెలుపాలి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

## కాంగ్రెస్ లోకి వలసల పర్వం



కందివనం మాజీ జడ్పీటీసీ సూర్య ప్రకాష్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక
పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫరూఖ్ నగర్ మాజీ జడ్పీటీసీ కంది వనం సూర్య ప్రకాష్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి జడ్పీటీసీ వెంకట రాం రెడ్డి,,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ రాం రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత గోవర్ధన్ గౌడ్,రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ సత్యనారయణ, జన్మదిన వేడుకలు.!




జర్నలిస్ట్ సత్యనారాయణ కు శాలువా కప్పి సన్మానించినా ఎమ్మెల్యే.!
టిడబ్ల్యూజేఏఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ.!

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తేస్తూ ఆ సమస్యల పరిష్కారానికై అక్షర రూపంలో కృషి చేస్తున్న జర్నలిస్ట్ మిద్దెల సత్యనారాయణ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదిన సందర్భంగా పబ్లిక్ వాయిస్ మిత్రబృందం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు ఎన్ని అవాంతరాలు ఎదురైనా న్యాయం వైపు నిలబడాలన్నారు అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో షాద్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏంబడి మల్లేష్ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం కమ్మదనం ప్రభుత్వ పాఠశాలలో జర్నలిస్ట్ లు సత్యనారాయణ, నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నులు, పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పబ్లిక్ వాయిస్ మిత్ర మండలి బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జన జాతరకు బయలుదేరిన
## - జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తుక్కుగూడలో జరుగుతున్న జన జాతర మహాసభకు బయలుదేరిన కేశంపేట్ మండల జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మరియు కేశంపేట్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ అండ్ టీం తోపాటు మండలానికి చెందిన మహిళామణులు.

## మేడ్చలము ఆతిష్ బాబు సోను జన్మదిన వేడుక సందర్భంగా రక్తదాన శిబిరం




ప్రజా గొంతుక / ధుందిగాల్ మండలం/ మేడ్చల్ జిల్లా/ ప్రతినిధి వినోద్ కుమార్

బిజెపి నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం కార్యదర్శి మేడ్చలము ఆతిష్ బాబు సోను జన్మదిన సందర్భంగా మల్లంపేట వార్డులో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.సుమారు వందమంది యువకులు రక్త దానం చేశారు.తన జన్మదిన వేడుకల సందర్భంగా రక్త దానం చేసిన దాతలకి అతీష్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

## హస్తంతోనే అభివృద్ధి




పేదలకు అభివృద్ధి వైపు నడిపే ఏకైక పార్టి కాంగ్రెస్

కాంగ్రెస్ యువ నాయకుడు యాదయ్య యాదవ్

కాంగ్రెస్ జన జాతరకు బయలుదేరిన - దేపల్లి కాంగ్రెస్ యువ నాయకులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తుక్కుగూడలో జరుగుతున్న జన జాతర మహాసభకు బయలుదేరిన దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు. శనివారం సాయంత్రం జరుగుతున్న జన జాతర మహా సభకు యువ నాయకుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని వారన్నారు. రైతులకు న్యాయం , రైతు పక్షాన పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాబట్టి ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపుకి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ , యాదయ్య యాదవ్ , కే వెంకట్ , అశోక్ , విశ్వానంద్ గౌడ్ , ఎండి షఫీ , రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి అవిర్బావ దినోత్సవం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క

సిరియాళ భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం మర్రిగూడ మండలం కుదబక్షిపల్లి గ్రామంలో బూతు అధ్యక్షులు గణేష్, సురేష్,కిరణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్రిగూడ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంగోత్ భాస్కర్ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రామవత్ జైల్ సింగ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కె భాస్కర్ నాయక్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతులకు కాంగ్రెస్ పార్టీ పాలనలో కన్నీళ్లే మిగిలాయి.బి

# ఆర్ ఎస్ రైతు నిరసన దీక్షలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల చెన్నూరు శనివారం రైతన్నలకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల, చెన్నూరు పట్టణంలోని రైతు నిరసన దీక్షలో పెద్దపల్లి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ నుండే ధాన్యానికి రూపాయలు 500 బోనస్ ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలని మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నాం. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోతే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లెక్కలు, అడుగుతున్నాడు.. ఎప్పటి వరకూ కుటుంబానైన ఏ మంత్రీ పరామర్శించడం లేదు.

ముఖ్యమంత్రి కి క్రికెట్ చూడడానికి ఉన్న సమయం రైతుల పంటపొలాలను చూడడానికి సమయం లేదు.కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.

2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి.

రైతులకు కాంగ్రెస్ పార్టీ పాలనలో కన్నీళ్లే మిగిలాయి.

కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని, రైతులను కాపాడాలి. మమ్మల్ని తిట్టండి కానీ రైతులను ఆదుకోండి. కాంగ్రెస్‌కు అధికారంలో వచ్చాక రైతులు రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొట్టమన్నడు కోమటిరెడ్డి.




9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో పంటలు ఇప్పుడు ఎండ లేదు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తప్పకుండా నిలదిస్తారు.రైతన్న కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతుల పక్షాన నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### రామకృష్ణాపూర్ పట్టణంలోభారతీయ
# జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ

-ఘనంగా జరుపుకున్న బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా శనివారం భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణములో జెండాలను .61 బూతు అధ్యక్షులు బద్రి సతీష్

వేముల సరస్వతి శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్సార్ కే స్కూల్

సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 58 70 భూత్ లో

కళాధర్ రెడ్డి శక్తి కేంద్ర ఇన్చార్జి 71 72 73 బూతులో జండాలను ఆవిష్కరించినారు

టిఫిన్ బైటక్ రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్. రామకృష్ణాపూర్ ఇన్చార్జి రెడ్డా మోహన్ . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ముల్లా పోశం. కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధాని కావడం కోసం 400 ప్లస్ ఎంపీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు రామకృష్ణాపురంలోని 35 బూతులలో ప్రతి బూతులలో 370 ఓట్లు వచ్చే విధంగా బూతు అధ్యక్షులు కష్టపడాలని అదేవిధంగా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన ఆకర్షితులై ప్రజలు దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ప్రతి బూతులోనూ భూతు అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రతిరోజు



కలుస్తూ ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చినారుఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర్ చారి. కోటపల్లి మండల ఇన్చార్జి బంగారు వేణుగోపాల్.సీనియర్ నాయకులు ఠాగూర్ ధన సింగ్. దండు రాజేందర్.బిజెపి పట్టణ ఉపాధ్యక్షులువైద్య శ్రీనివాస్. ముద్దసాని శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్. బిజెపి నాయకులు జి రెడ్డి కళాధర్ రెడ్డి. ఓరుగంటి సాయి కృష్ణ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్. బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంగారు ప్రసాద్. వరముని లక్ష్మణ్. బీజేవైఎం నాయకులు గుండేటి శ్రీకాంత్. మామిడాల రాజయ్య. మల్లెతుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు

### జనగామ నియోజకవర్గ
# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





- డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
- తుక్కుగూడ జనజాతర సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- జెండా ఊపి వాహనాశ్రయాన్ని ప్రారంభించిన కొమ్మూరి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొననున్న తుక్కుగూడ జనజాతర సభకు డీసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు.ఈ సభ వేదికగా పార్టీ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేయనున్నారు.దీంతోపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కూడా ప్రకటించనున్నారు.జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సుమారుగా 600 వాహనాలలో ఈ సభకు కార్యకర్తలను తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వాహనాశ్రయాన్ని కొమ్మూరి జెండా ఊపి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మరియు సామాన్య ప్రజలు అన్ని రకాల వర్గాలు సుఖ సంతోషాలతో ఉన్నారని,ప్రభుత్వ పథకాలు అన్ని రకాల వర్గాలకు అందడంతో ప్రతి ఒక్కరూ సంతోషకరంగా ఉన్నారని అన్నారు.జనగామ నియోజకవర్గం లో అన్ని రకాలుగా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభంజనం కొంసాగుతుందన్నారు.కేసీఆర్ దొంగదీక్షలు చేసినట్లే దీక్ష యాత్రలు చేస్తూ ముసలి కన్నీరు కారుస్తున్నాడని,రైతులపై ప్రేమ ఉంటే మోడీ తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు పార్లమెంట్ లో ఎందుకు మద్దతు ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నిస్తున్నా అన్నారు.రైతుల నిజమైన బాధలు తెలుసుకోవాలని అనుకున్నోడు దేవరుప్పుల యాత్రకు ముందే ఎందుకు బోర్లు వేయించాడని,కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఎన్నో కుట్రలు,ఫోన్ ట్యాపింగ్ చేశాడు. జనగామలో నా ఇంటికి దగ్గరలోనే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇండ్లను అద్దెకు తీస్కొని నా,నా కుటుంబీకుల ఫోన్లు,నా వ్యక్తిగత కార్యదర్శి,నా అనుచర వర్గం ఫోన్ లు ట్యాప్ చేసి దొంగ ఓట్లు చేర్పించి అక్రమంగా గెలిచాడు.మోసాలు కేసీఆర్ నైజం అందుకే ఇంటికి పంపారు.సిగ్గు లేకుండా రైతుల్ని రెచ్చగొడుతూ యాత్రలు చేస్తుండు.కేసీఆర్ పనైపోంది,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు.భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి,వరంగల్ లో కడియం కావ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తాం అని,కేసీఅర్ ను దగ్గర ఉండి చుసిన వ్యక్తిగా చెబుతున్నా అయన మోసగాడు లక్ష కోట్ల ఆస్తులు పోగేసుకుండు వాటిపై విచారణ జరిపి ప్రజలకు పంచాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి,సర్వల నర్సింగరావు,పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్,

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్,డిసిసి కార్యదర్శి గంగ%శీ% నరసింహారెడ్డి,బచ్చన్నపేట అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాయితపురం మహేందర్ రెడ్డి,మేడ శ్రీనివాస్,ఆలేటి సిద్దిరాములు,

బొట్ల నర్సింగరావు,చెంచారపు కరుణాకర్ రెడ్డి,నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ,తరిగొప్పుల మండల అధ్యక్షులు యాదగిరి గౌడ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి,సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ బాలరాజు,వంశీధర్ రెడ్డి,మసాపేట రవీందర్ రెడ్డి,శివరాత్రి కుమార్, సూదగని కృష్ణ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి, ఆండాలు,జాయ మల్లేశం,వేముల మల్లేశం,దాసరి శేఖర్,బంద్రు సిద్దులు,మోర్తాల ప్రభాకర్,గొలుసుల దుర్గేష్ ,మచ్చ ప్రవీణ్, జనార్ధన్,బొరెల్లి సిద్దులు,మురళి,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి,గాజే అనిల్,జనార్దన్,ఆజాం,బీర్ల సత్యనారాయణ,ఎలగందుల వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

# జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**మద్దుకూరు గ్రామంలో ఉత్సాహంగా రక్తదానం చేసిన దాతలు**


**ప్రజా గొంతుక ఏప్రిల్ 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.జేఎస్ఎఫ్ వ్యవస్థాపకులు పాస్టర్ కుంజ రామకృష్ణ తమ కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం మొదలు పెట్టిన ఈ రక్తదాన శిబిరం విజయవంతం అయింది.ఈ కార్యక్రమానికి ఆర్వీఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో జేఎస్ఎఫ్ వ్యవస్థాపకులు పాస్టర్ కుంజ రామకృష్ణ మాట్లాడుతూ తమ కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించామని చెప్పారు.రక్తం అవసరం అయిన సందర్భంలో పేషంట్ యొక్క పరిస్థితి ఎలా ఉంటుందో తనకు అనుభవమేనని తన ఇరవై ఏళ్ల కిందటి అనుభవాన్ని దాతలతో పంచుకున్నారు.ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం కోసం ముందుకు రావాలని ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించి సమాజంలో తనవంతు సహాయం చేస్తానని చెప్పారు.ఆర్వీఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న మాట్లాడుతూ పాస్టర్ కుంజ రామకృష్ణ వారి కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రశంసించారు.అలాగే ప్రతి ఒక్కరూ రక్తం అవసరమైన సందర్భంలో తమ బందువులు,స్నేహితుల్ని రక్తదానం చేయడం కోసం ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు పాస్టర్ కుంజ రామకృష్ణ వారి సతీమణి కృష్ణవేణి స్తానిక మద్దుకూరు యువత,ఆర్వీఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న మరియు ఇప్పటికే నలభై ఎనిమిది సార్లు రక్తదానం చేసిన నరేష్ సిరి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ కేపీకి జన్మదిన సందర్భంగాశుభాకాంక్షలు తెలిపిన స్నేహ మిత్ర బృందం సభ్యులు



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్నేహ మిత్ర బృందం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కార్మిక నేత , స్నేహ సభ్యులు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా షాద్ నగర్ లో జర్నలిస్ట్ గా సమాజంలో జరిగే అన్యాయాలను ఎలుగెత్తి చాటిన ఘనత ఆయనది, అంతే కాదు అనేక మందిని ఆర్థికంగా సేవాకార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అని కొనియాడారు. కార్మిక వర్గానికి కొండంత అండ కేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర బృందం సభ్యులు నక్కల వెంకటేష్ గౌడ్, మలినేని సాంబశివ రావు, అనిల్ కుమార్ గౌడ్ , చిల్కమరీ ప్రభాకర్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో మూగ జీవుల కొరకు నీటి తొట్లు ఏర్పాటు



**ప్రజా గొంతుక ఏప్రిల్ 6 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్**

ములకలపల్లి అటవీ శాఖ రేంజ్ పరిధిలో పొగళ్లపల్లి,చాపరాలపల్లి ముత్యాలంపాడు బీట్ పరిధిలలో అడవులలో ములకలపల్లి రేంజర్ రవి కిరణ్ ఆదేశాల మేరకు మూగజీవాలకు తాగునీటి సౌకర్యం కొరకు అటవీశాఖ సిబ్బంది సాసర్ ఫీట్స్ నీటి తొట్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవికిరణ్ మాట్లాడుతూ డి ఎఫ్ ఓ కృష్ణ గౌడ్ ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు మొదటి విడతగా తమ రేంజ్ పరిధిలోని ముత్యాలంపాడు చాపరాల పల్లి పొగలపల్లి బీట్ లలో అడవి జంతువులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది.

# రైతుల హామీలు నెరవేర్చని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

**- రైతన్నలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి**

**-రైతుల వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వాలి**

**- రైతు దీక్ష లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి.కౌలు రైతులకు హామీ ఇచ్చిన విధంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ధాన్యానికి మద్దతు ధర అందించడంతోపాటు వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రైతులు సాగునీరు అందక పంట నష్టపోయారన్నారు.పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు.దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన హామీలు పూర్తి చేయని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.నిరసన దీక్షలో బారాస నాయకులు,కార్యకర్తలతో పాటు రైతులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం ఏరియాలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను కూల్చివేసిన కొత్తగూడెం ఏరియా సిబ్బంది.

**ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 6/**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఎవరైనా అక్రమ కట్టడాలను నిర్మించినట్లయితే కంపెనీ నియమ నిబంధనల ప్రకారం కూల్చి వేయడం జరుగుతుంది. 2024 ఏప్రిల్ 6 శనివారం ఏ.ఎస్.బి నగర్, సోలార్ ప్లాంట్ పక్కన గల బేతనియలోని కంపెనీ స్థలం నందు అక్రమ కట్టడం నిర్మించినట్లు జనరల్ మేనేజర్ నోటీసులోకి రావడం జరిగింది. ఆ సమాచారం వచ్చిన వెంటనే స్పందించి అట్టి అక్రమ కట్టడాలను కూల్చివేయడం కొరకు సంబంధిత ఎస్టేట్స్ అధికారులు మరియు సెక్యూరిటీ అధికారులను అక్కడికి పంపించి, అట్టి అక్రమ కట్టడాలను కూల్చడం జరిగింది.

అలాగే అక్రమ కట్టడాలను ఎవరు నిర్మించిన కూల్చివేయడం జరుగుతుందని అట్టి అక్రమ కట్టడాలను నిర్మించుటకు ఖర్చు చేసిన సొమ్ము వృధాగా పోతుందని కాబట్టి కంపెనీ స్థలంలో ఎవరైనా అక్రమ కట్టడాలను నిర్మించినట్లయితే వాటిని కూల్చివేసి మరియు కంపెనీ నియమ నిబంధన ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు. అలాగే ఎస్టేట్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది రెగ్యులర్ గా నిఘా పెట్టడం జరుగుతుందని గతంలో చాలాసార్లు సంబంధిత ఎస్టేట్స్ అధికారులు మరియు సెక్యూరిటీ అధికారులు పలుమార్లు అక్రమ కట్టడాలను కట్టవద్దని శ్రీమతి.రుక్మిణి, ప్రజా ప్రతినిధిని హెచ్చరించినప్పటికి వారు అట్టి విషయాలను ధిక్కరించి అక్రమ కట్టడాలను నిర్మించడం జరిగింది కావున అట్టి అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగింది.

కావున ఇట్టి అక్రమ కట్టడాలను కంపెనీ స్థలంలో ఎవరు నిర్మించవద్దని ఇట్టి నిర్మాణం నందు ఎటువంటి వివక్షలకు తావు లేకుండా అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై చర్యలు తీసుకొని పడతాయని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తెలియజేయడం జరిగింది.





## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా......**

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజనగరం రవి వ్యవసాయ క్షేత్రంలో ఉపేందర్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి బిజెపి వనపర్తి నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేస్తూ బూత్ కమిటీ ఓటర్ లిస్ట్ ను పరిశీలించడం జరిగింది కొద్ది రోజు లలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు రాజనగరం నుంచి రావాలని కార్యకర్తలకు మార్గదర్శనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్ శివ దాసర్ల రవి రమేష్ పాల్గొన్నారు..

## వనపర్తి పురపాలిక చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం



**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా**

వనపర్తి పురపాలికను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మహేష వైస్ చైర్మన్ గా పాకనాటి కృష్ణయ్య గత నాలుగు నెలలుగా వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠతకు నేటితో తెర పడింది వనపర్తి పురపాలిక చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది చైర్మన్గా పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్గా పాకనాటి కృష్ణులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుశనివారం వనపర్తి మున్సిపాలిటీలో అధికారికంగా చేపట్టిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధించింది వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సైతం తన మద్దతును పుట్టపాకల మహేష్ కు తెలియజేశారు దాంతో 22 మంది కౌన్సిలర్ల తో పాటు ఎమ్మెల్యే మద్దతుతో మొత్తం 23 మంది కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారు ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వనపర్తి పురపాలికలో కౌన్సిలర్లుగా ఎన్నికయ్యామే తప్ప గత ప్రభుత్వంలో ఎలాంటి గౌరవాన్ని పొందలేదని కౌన్సిలర్ పదవి కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోయిందని, అవమానాలు ఎదుర్కొని అభివృద్ధికి సహకరించమే తప్ప అడ్డుపడలేదని అలాంటి కౌన్సిలర్లను చిన్నచూపు చూసిన బి ఆర్ ఎస్ పార్టీ లో ఇముడ లేక నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన పుట్టపాకల మహేష్ కు వైస్ చైర్మన్గా ఎన్నికైన పాకనాటి కృష్ణలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు

## కామ్రెడు బాల్ చంద్ర త్రయంబక్ రణదివే 34వ వర్ధంతి



**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**

మర్రిగూడ మండలం కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమ వ్యవస్థాపకుడు కామ్రేడ్ బిటి రణధీవే 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ దేశంలో కార్మికుల సమస్యల పట్ల కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఒక కార్మిక యూనియన్ సిఐటియు స్థాపించిన మహా ఉద్యమ నేత కామ్రేడ్ బీటీ రణదివే అని అన్నారు. ఆ మహానేత స్ఫూర్తితో కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడానికి అనేక పోరాటాలు చేసిన సంఘం సిఐటియు ఆ సంఘానికి నాయకత్వం వహించి సంఘాన్ని నిర్మించిన మహానేత బీటీ రణదివే అని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంపు ముత్తమ్మ, అయిత పాక పద్మ,గ్యార దుర్గమ్మ, గ్యార యాదగిరి, యాచారం జంగమ్మ, హేమలత, ఇందిరమ్మ, నరసమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అందరి చూపు బీజేపీ వైపే .....

**- మూడో సారి మోడీ ప్రధాని కావడం ఆవశ్యకం**

**- మాణిక్యపురం గ్రామ బిజెపి సీనియర్ నాయకులు చౌదరపల్లి**

**ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:**



దేశంలోని యువతి,యువకులు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని,బిజెపి అంటే చాలా ఇష్టమని చెబుతున్నారని,మూడో సారి మోడీ ప్రధాని కావడం ఆవశ్యకం అని లింఘాల ఘనపురం మండలం మాణిక్యపురం గ్రామ బిజెపి సీనియర్ నాయకులు చౌదరపల్లి సతీష్ అన్నారు.శనివారం బిజెపి పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ వారు మాట్లాడారు.ప్రతి గ్రామంలో యువతి యువకులను తిరిగి కలవడం జరిగిందన్నారు.యువకులను అడిగినా,వ్యవసాయం చేసుకునే రైతులను అడిగినా కూడా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు నచ్చి ఈసారి నరేంద్ర మోడీనే మళ్ళీ ప్రధానిగా ఉండాలని చూస్తున్నారని అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి 400 సీట్లకు పైగా గెలిచి అధికారంలోకి రాబోతుందన్నారు.బిజెపి అంటే ఒక నమ్మకం అని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు 25 వేల రూపాయలు చెల్లించాలి




ప్రజా గొంతుక ఏప్రిల్ 6 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు దేవరకొండ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు అవుతున్న ఇప్పటివరకు రైతు రుణమాఫీ చేయకపోవడం రైతు సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం రాష్ట్రంలో కరువు శివతాండవం చేస్తున్న పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రి గుంపు మేస్త్రీ రేవంత్ రెడ్డి రైతు సమస్యల పైన సమీక్ష చేయకుండా తన గుంపు వెంటేసుకొని ఐపీఎల్ మ్యాచ్లను వీక్షించడం చాలా బాధాకరమని ఇదే సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తను అనారోగ్య సమస్యలు ఉన్న రైతు సమస్యలు తెలుసుకోవడం కోసం గ్రామాలలో తిరుగుతుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గుంపును వెంటేసుకొని సినిమా వాళ్ళతో కలిసి క్రికెట్ మ్యాచ్లను చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు రైతు సమస్య పట్ల ఎటువంటి అవగాహని లేనటువంటి ఈ ముఖ్యమంత్రిని గుడ్డిగా నమ్మి ఓట్లేసినందుకు ఇయ్యాల ప్రజలు ఎంతో బాధపడుతున్నారని ఆరు గ్యారెంటీ లంటూ అరచేతిలో వైకుంఠాన్ని చూపించి ఇప్పుడు వరకు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు చేయకపోవడం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 2,500 రూపాయలు అని వృద్ధాప్య పింఛను ఐదు వేలకు పెంచుతామని ఇప్పటివరకు అమలు చేయలేదని ఇలా రైతు సమస్యలు పట్టించుకోని ఇలాంటివారు అధికారంలో ఉంటే రైతులకు మెడన ఉరితాడేనని ఇప్పటివరకు 200 మంది రైతులు వృత్తి చెందిన ఎటువంటి సమీక్ష చేయని ముఖ్యమంత్రి అమలు కానీ దొంగ హామీలతో గద్దెనెక్కిన ఈ ముఖ్యమంత్రి వెంటనే కరువుతో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25,000 చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# మోదీజీ తో దేశ అభివృద్ధి సాధ్యం...



జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడిబీరప్ప

ఘనంగా 44 వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప తన ఇంటి వద్ద బిజెపి ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏకాత్మ జాతీయవాద సిద్ధాంతా పునాదుల మీద ఏర్పడి, దేశ ప్రగతి , నూతన సాంకేతిక విధానంతో వికసిత భారత నిర్మాణానికి , ప్రజలందరినీ భాగస్వాములు చేసి నవభారత నిర్మాణానికి పునాదులు వేస్తు ప్రపంచం లోనే భారత్ను విశ్వ గురువుగా నిలబెట్టాలనేదే భారతీయ జనతా పార్టీ అంతిమ లక్ష్యం, ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ప్రతి కార్యకర్తకు శుభాకాంక్షలు. తెలిపారు ప్రతి కార్యకర్త భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం సైనికునిల పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అని అన్నారు ఈ కార్యక్రమంలో బేజాడి సిద్ధులు, కంసాని బాలకృష్ణారెడ్డి, పత్తి భాస్కర్, ఇంద్రపురి రాజు, దొమ్మాట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రజకుల రక్షణ చట్టంపై అవగాహన సదస్సు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రజక సహకార సంఘాల పైన అవగాహన సదస్సు రేగళ్ల సుధాకర్ అధ్యక్షతన వారి ఇంటి దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు ముదిగొండ. రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది పైగా రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రజకులు తీవ్రంగా వెనకబడి ఉన్నారని, కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రజకులను ఆర్థికంగా ఆదుకోవాలని రజక ఫెరడేషన్ ఏర్పడి 40 సంవత్సరాలు దాటిందని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ కి పాలకవర్గాన్ని నియమించకుండా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఫెడరేషన్కు అనుబంధంగా 4000 సహకార సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని వాటితో పాటు నూతనంగా ప్రతి గ్రామంలో పట్టణాలలో సొసైటీలను ఏర్పాటు చేసుకున్న వాళ్ళందరికీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు అందించాలని రజకులపై సామాజిక కుల, వివక్షత దాడులు దౌర్జన్యాలు అరికట్టే ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని రజక వృత్తిదారులకు ఉపాధి నిమిత్తం ప్రతి ఒక్కరికి 10 లక్షల ఆర్థిక భరోసా ప్రభుత్వం కల్పించాలని ప్రతి జిల్లాకి 10 కోట్లతో అభివృద్ధి పరుస్తామని ప్రభుత్వం తమ ఎన్నికల హామీలలో తెలిపారని వాటిని అన్నిటిని సత్వరమే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికీ రజక వృత్తిదారులకి ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇంట్లో జీవిస్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని జిల్లాలో అనేక చోట్ల రజక వృత్తిదారులకు కేటాయించబడ్డ మాన్యం, ఇనామ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రజకుల భూములకు పట్టాలిచ్చి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ. నాగ ముత్యం, రేగళ్ల. సుధాకర్ అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ కాంగ్రెస్ మహా

# సభకు బయలు దేరిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు

తుక్కుగూడ మహాసభకు వెళ్తున్న సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 6: ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్య క్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరిన జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ నేతలు, ఇట్టి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముఖ్య అతిధులు గా హాజరవుతున్న శుభ సందర్భంగా, జిల్లా నుండి కాంగ్రెస్ నేతలు సభను విజయవంతం చేయడానికి తమ వంతు కృషిగా బయలుదేరారు.

ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతావనికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, అరవై యేండ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం చితికి ఛిద్రం అయిందని, తెలంగాణ ప్రజలు దొరను గద్దె దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అలాగే కేంద్రంలో కూడా మతతత్వ పార్టీ అయిన బీజేపీ పార్టీనీ గద్దె దింపడమే లక్ష్యంగా ప్రజలందరూ పని చేస్తున్నారని, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని, రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయ మని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తూ, రెగ్యులర్ పోస్టులు వేస్తూ, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ఆరు గ్యారంటిల అమలుకు శ్రీకారం చుడుతూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ద్వారా మహిళ లకు ఉచిత విద్యుత్ పథకం, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స లాంటి పథకాలు అమలు చేసి మహిళల్ని మహరాణుల్ని చేయడమే లక్ష్యంగా కదులుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలు ఇవ్వడానికి, పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. అలాగే నేడు తుక్కుగూడలో పార్లమెంట్ ఎన్నికల కోసం దేశంలోని మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ రాహుల్ గాంధీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది, అందుకే భారీగా జిల్లా నుండి అందరూ తుక్కుగూడ సభను విజయ వంతం చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే సామాన్యుడు బ్రతుకు తాడని, బీజేపీ పార్టీలో నిత్యా వసర సరుకుల ధరలు కొండెక్కి కూర్చున్నాయి అని, బీజేపీ పార్టీ పేదరిక నిర్మూలనా కోసం కృషి చేసిన దాఖలాలు కూడా లేవని అన్నారు. పేదల నేస్తం హస్తం మాత్రమే అని హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలి.

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**



ములుగు ఏప్రిల్ 6: మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రభుత్వ పాఠశా లల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వ హించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్య తను స్థానిక మహిళా సంఘా లకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జిల్లా వ్యాప్తంగా 353 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 122 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 231 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు.

ఏప్రిల్ 15 వ తేదీ నుండి పనులను ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయి లెట్లు, త్రాగు నీటి సరఫరా , తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో జూన్ 10 నాటికి మౌలిక వస్తు వుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయ గుంపులలో త్రాగునీటి సమస్య తలెత్త కుండా చూడాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుండెంగవాయి గుత్తి కోయ

గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు.

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 6: ములుగు జిల్లాలోని గుత్తి కోయ గుంపు లలో గిరిజనులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

శనివారం ఏటూరు నాగారం మండలంలోని గుండెటంగ వాయి గుత్తి కోయ గుంపులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూర్ నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బ తగల కుండా తగు జాగ్రత్తలు పాటించాలని , పనులకు వెళ్లే సమయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్త కుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే త్రాగు నీటిని పరీక్షించారు , నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దృష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించా రు. గర్భిణీ స్త్రీలు తమ వివరా లను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేసుకోవా లని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని , ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాద మని సూచించారు.

గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్ , ఏఎన్ఎం లు నిరంతరం పర్యవేక్షించాలని , ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని సూచించారు.

అనంతరం గిరిజనుల జీవన విధానం, వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు.

గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు , 25 మందికి మలేరియా , 15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవ డం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ వెంకటసతీష్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, ఏఈ మోహన్, గ్రిడ్ అధికారి సంధ్యారాణి , రోయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఇద్దరు పోలింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏటూర్ నాగారం ఆర్డబ్ల్యూఎస్ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.



తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



బండ నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# "జన జాతర" సభకు కదిలిన కాంగ్రెస్ జన సైన్యం



మండల అధ్యక్షుడితో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు



పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తుక్కుగుడా లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు జనగామ డిసిసి అధ్యక్షులు , కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు బచ్చన్నపేటకు చేరుకున్నారు. అనంతరం తుక్కుగూడకు భారీ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే తుక్కుగూడ లో సభ నిర్వహించిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఇప్పుడు కూడా ఈ సభ ద్వారా కేంద్రంలో కూడా అధికారంలోకి రాబోతుంది అన్ని అన్నారు. ఇక్కడి నుండే 6 గ్యారంటీలో ప్రకటించాము మళ్లీ ఇప్పుడు ఇకనుంచి మరిన్ని గ్యారెంటెడ్ పథకాల మేనిఫెస్టో ప్రకటించబోతున్నారని, ప్రతి పేదవారికి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామ శాఖ అధ్యక్షులు,



## పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు